
# మోకీలు మార్పిడిలో ఆధునిక సాంకేతికత - నావిగేషన్ / రోబోటిక్స్

నావిగేషన్ సహాయంతో మోకీలు మార్పిడిలు ఎంతో కాలంగా జరుగుతున్న నేపథ్యంలో గత కొన్నాళ్లుగా రోబోటిక్స్ సహాయంతో మోకీళ్ళ మార్పిడి ఆపరేషన్ చేయబడుతుంది.

అతి తక్కువ కండకోత వల్ల మృదు కణజాలాన్ని ఖచ్చితమైన విధంగా సమతౌల్యపరచడం వల్ల పేషెంటుకు నొప్పి తక్కువగా ఉండడం, త్వరగా కోలుకోవడం అనేవి సాంప్రదాయ పద్ధతిలో చేసే శస్త్రచికిత్సల కంటే ఈ రోబోటిక్ పదతిలో చేయడం వల్ల మరింత మెరుగైందని చెప్పవచ్చు.

**రోబోటిక్స్ వల్ల ప్రయోజనాలు:**

- ఖచ్చితమైన అలైన్‌మెంట్
- చిన్న గాయం, తక్కువ నొప్పి
- అవసరమైనంత వరకే ఎముక కోత
- సహజమైన మోకీలు అనే భావన
- ఇంప్లాంట్ మన్నికలో పెరుగుదల
- హాస్పిటల్ లో ఎక్కువ రోజులు ఉండకపోవడం, త్వరగా కోలుకోవడం



**డా॥ కీర్తి పాలడుగు**


**కీలు మార్పిడి, ఆర్థరోస్కోపి మరియు ట్రామా సర్జన్, శ్రీకర హాస్పిటల్స్**

ఎముక యొక్క పాడయిన భాగాన్ని ఖచ్చితంగా గుర్తించి, అవసరమైన వరకే, కేవలం పాడయిన భాగాన్ని మాత్రమే తీయడంలో ఈ రోబోటిక్స్ సహాయపడుతుంది. ఇంప్లాంట్ యొక్క పరిమాణం ఖచ్చితంగా బేరీజు వేసి ఖచ్చితమైన స్థానంలో అమర్చడం వలన ఈ రోబోటిక్స్ శస్త్రచికిత్సల వల్ల మెరుగైన ఫలితం సాధించవచ్చు. ఈ పద్ధతి అత్యంత ఆధునికమైన, అత్యంత విలువైన కీలు మార్పిడిని అందిస్తుంది. అనగా మోకాలు పునర్నిర్మాణం జరిగిన విధంగా, ఇంప్లాంట్ ఎక్కువకాలం మన్నడం వలన పేషెంటు పూర్వ స్థితికి చేరుకోగలరు.

మనందరికి తెలిసిన విధంగా టెక్నాలజి మరియు వైద్యం అనేవి దినదినాభివృద్ధి చెందుతున్న వ్యవస్థలు. టెక్నాలజి మరియు జీవిత సంరక్షణ అనుసంధానంలో ఇనుమడింపబడిన రోబోటిక్స్ శస్త్రచికిత్సలు ఖచ్చితమైన ఫలితాలు సాధించడంలో ఇంతకు ముందు వాటికంటే ఎంతో ఉన్నతమైనవి.



**శస్త్రచికిత్స ముందు** **శస్త్రచికిత్స తరువాత**




వయసు పైబడిన వారిలో ఈ కీలు మార్పిడి శస్త్ర చికిత్సలు అనేవి అత్యంత విజయవంతంగా, జీవితాన్ని మార్చే విధంగా ఉండడానికి రోబోటిక్ ఇంజనీర్లు మరియు సర్జన్లు కలిసి పనిచేయడం 2010 నుండి ప్రారంభించారు. 2012 నుండి తొలిసారి FDA అనుమతి పొంది వార్తల్లో నిలచింది. క్రమంగా కీలు మార్పిడి శస్త్రచికిత్సలో రోబోటిక్స్ విధానం అనేది ఒక విప్లవంగా ముందుకు సాగుతుంది.

ఎముక మృదులాస్థిని కత్తిరించడంలో ఈ రోబోటిక్స్ అత్యంత కీలక పాత్రను పోషిస్తుంది. కేవలం పాడయిన మృదులాస్థిని మాత్రమే తొలగించి ఆరోగ్యంగా ఉన్న మృదులాస్థికి కనీసం ఒక మిల్లీమీటర్ కూడా నష్టం లేకుండా ఎంత వరకు కట్ చేయాలో ఖచ్చితంగా అంతే కట్ చేయడం జరుగుతుంది.



చేతితో పట్టుకుని చేసే ఈ రోబోటిక్స్ వ్యవస్థలో ఒకసారి మోకాలు కీలు యొక్క పూర్తి స్థితిని నమోదు చేసుకుని దాని ప్రకారం ఎముక యొక్క పాడయిన ప్రదేశం మాత్రమే తొలగిస్తుంది.


**శ్రీకర హాస్పిటల్స్, మియాపూర్, హైదరాబాద్. ఫోన్: 040 - 4747 0000, 91000 49797**